మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


సోమవారం MONDAY 23.6.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 359 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

సోమవారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-53. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 10-10 వరకు. నక్షత్రం: కృత్తిక పగలు 3-17 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-40 నుంచి మర్నాడు ఉదయం 7-07 వరకు. రాహుకాలం: ఉదయం 7-22 నుంచి ఉదయం 9-01 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-44 నుంచి పగలు 1-37 వరకు. అమృతకాలం: పగలు 1-06 నుంచి పగలు 2-33 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## భారత్‌లో మహిళలు ఒంటరిగా తిరగొద్దు



పలు ప్రాంతాల్లో లైంగిక దాడులు, హింసాత్మక ఘటనలు

పౌరులకు అమెరికా అడ్వైజరీ

ఉత్తర తెలంగాణపైనా హెచ్చరిక › 11


## లక్ష మంది టెకీలపై వేటు!



ఈ ఏడాదిలోనూ భారీగా తొలగింపులు

వేల మందిని ఇంటికి పంపుతున్న దిగ్గజ సంస్థలు › 11

# ఇరాన్‌పై అమెరికా భీకర దాడి





దాడిలో ధ్వంసమైన ఫోర్డో అణుకేంద్రం (ఉపగ్రహ చిత్రం)

## మూడు అణుకేంద్రాలపై విరుచుకుపడిన అగ్రరాజ్యం

### భూగర్భ న్యూక్లియర్ ప్లాంట్ లక్ష్యంగా భారీ దాడులు

- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలోకి అమెరికా
- ఆపరేషన్ 'మిడ్‌నైట్ హ్యామర్' పేరిట దాడి
- బంకర్ బస్టర్ బాంబులతో బీభత్సకాండ!
- ఫోర్డో సహా 3 అణు కేంద్రాలు ధ్వంసం
- ప్రతీకారానికి పాల్పడితే మరిన్ని దాడులు
- శాంతి కావాలా? విషాదం కావాలా?: ట్రంప్
- మీరు ప్రమాదకర యుద్ధం మొదలుపెట్టారు
- అమెరికాకు శాశ్వత గాయం ఖాయం!
- అగ్రరాజ్యానికి ఇరాన్ ఘాటు హెచ్చరికలు

దుబాయ్, జూన్ 22: అందరూ ఊహించినట్టుగానే ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా యుద్ధరంగంలోకి దిగింది. ఇరాన్ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పి రెండు రోజుల్లో దాడులకు తెగబడింది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలు లక్ష్యంగా బంకర్ బస్టర్ బాంబులతో అమెరికా విరుచుకుపడింది. ఆపరేషన్ 'మిడ్‌నైట్ హ్యామర్' పేరిట ఎంతో పకడ్బందీగా జరిపిన ఈ దాడులను 25 నిమిషాల్లో ముగించింది. సుమారు 125 యుద్ధ విమానాలు, ఏడు › 10వ పేజీలో



## హర్మూజ్ జలసంధి మూసివేత!

- ఇరాన్ పార్లమెంట్ నిర్ణయం
- ప్రపంచ ఆయిల్ అవసరాల్లో 20% ఇక్కడి నుంచే రవాణా
- చమురు ధరలు పెరిగే అవకాశం
- భారత్‌పై ప్రభావం తక్కువే!

› 10

# సుప్రీంకోర్టుకు వెళ్లరెందుకు?

రేవంత్ మౌనం.. తెలంగాణకు శాపం!

## బనకచర్లపై సాచివేత ధోరణిలో కాంగ్రెస్ సర్కార్

- తమిళ నాట బీజేపీ రాజకీయ క్రీడకు కాంగ్రెస్ సహకారం
- ఇప్పటిదాకా కావేరి లింక్‌పై నోరు విప్పని ముఖ్యమంత్రి
- అన్యాయంపై న్యాయస్థానానికి వెళ్లకుండా తాత్సారం
- గోదావరి బేసిన్‌లో కేంద్రం 'విభజన' విధానం అమలు
- ఒక్కో రాష్ట్రాన్ని ఒక్కోతీరుగా నోరు మూయిస్తున్న మోదీ
- 8 మంది ఎంపీలనిచ్చినా తెలంగాణ గొంతుకోస్తున్న బీజేపీ

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : రాజకీయంగా, సిద్ధాంతపరంగా.. బీజేపీ-కాంగ్రెస్ వైరుధ్యమున్న రెండు జాతీయ పార్టీలు. మరి..బీజేపీ తమిళనాట రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణకు చారిత్రక అన్యాయం చేసేందుకు ఒడిగడితే కాంగ్రెస్ ఏం చేయాలి? ప్రజలు నమ్మి అధికారమిచ్చినందుకు తెగేసి కొట్లాడాలి. జాతీయ స్థాయిలో గళం వినిపించాలి. కేంద్రం బుల్డోజ్ చేయాలని ప్రయత్నిస్తే దేశ అత్యున్నత న్యాయస్థానం తలుపు తట్టాలి. కానీ కావేరి లింకు పేరిట కేంద్రం తెలంగాణ కండ్లలో పొడుస్తున్నదని తెలుస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం పెదవి విప్పడం లేదు. పైగా అసలు వివాదాన్ని లేవనెత్తకుండా బీఆర్‌ఎస్‌పై ఆరోపణలతో విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. తెలంగాణను ఎడారి చేసే కుయుక్తులు కొనసాగుతున్నా సీఎం మౌనరాగం ఆలపిస్తుండటంతో › 2వ పేజీలో



### ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రీతిన..

గోదావరి బేసిన్‌లో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తెలంగాణ, ఏపీ, ఒడిశా, పాండిచ్చేరి ఉన్నాయి. కావేరికి నీళ్లను తరలిస్తే నష్టపోయేది మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలే. అందుకే మోదీ సర్కారు తెలంగాణమినహా మిగిలిన రాష్ట్రాలకు ఇతర ప్రాజెక్టులపై సహకారం అందించి వాటి నోరు మూయిస్తున్నది.


**మహారాష్ట్రకు..** కృష్ణా-కొయిన ఇంట్రా రివర్ లింక్ ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేస్తామని కేంద్రం హామీ

**ఛత్తీస్‌గఢ్‌కు...** రూ.49 వేల కోట్ల విలువైన బోధ్‌ఘాట్‌తో పాటు మహానది-ఇంద్రావతి లింకు ప్రాజెక్టుకు అనుమతులు

**కర్ణాటకకు...** కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్-2 అవార్డు అమలు ద్వారా ఆల్మట్టి ఎత్తు, స్టోరేజీ పెంచుకోవడం.. అప్పర్‌భద్ర ప్రాజెక్టు, నావలి రిజర్వాయర్ విస్తరణ ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు

**ఆంధ్రప్రదేశ్‌కు...** గోదావరి-కావేరి అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా ఏపీ రూపొందించిన రూ.80 వేల కోట్ల బనకచర్ల ప్రాజెక్టుకు నిధులు, అనుమతులు

**మరి తెలంగాణకు... ???**



## ఆదాయం.. అధోముఖం

- 2015-16లో 56 శాతానికిపైగా వృద్ధి
- 2024-25లో వృద్ధి ఆరుశాతం లోపే
- గాడితప్పిన తెలంగాణ రాష్ట్ర ఆదాయాలు
- నాన్‌ట్యాక్స్ రెవెన్యూ పెంచడంలో విఫలం
- నిధుల కొరతతో అల్లాడుతున్న పలు శాఖలు
- మొత్తంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గందరగోళం
- ఆదాయం పెంచాలని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ భేటీలో భట్టి పిలుపు

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం దారుణంగా పడిపోయింది. ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడితప్పింది. వచ్చే ఆదాయం, చేసే ఖర్చుకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. ఆర్థిక ఇబ్బందులు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. నాన్-ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంలో అధికార యంత్రాంగం విఫలమవుతున్నది. బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయి. తొమ్మిదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఆదాయం ఏటికేడు రాకెట్‌లా దూసుకెళ్లింది. 2015-16లో రాష్ట్ర సొంత రాబడుల్లో (ఎస్‌వోఆర్) 52.2 శాతం వృద్ధి , రెవెన్యూ ఆదాయంలో 49.2 శాతం వృద్ధి, మొత్తం రాబడుల్లో 56.4 శాతం వృద్ధి నమోదైంది. అదే రేవంత్ పాలనలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌వోఆర్ గ్రోత్ 2.2 శాతం, రెవెన్యూ ఆదాయ వృద్ధి 2.5 శాతం, మొత్తం ఆదాయ వృద్ధి 5.8 శాతం వద్దే ఆగిపోయింది. ఆదాయం › 7వ పేజీలో

# అడవి బిడ్డలపైకి.. బుల్డోజర్

కాంగ్రెస్ సర్కార్ దౌర్జన్యం

### ఆడబిడ్డల బట్టలు చింపి, బూటు కాళ్లతో తన్ని దాష్టీకం





'అది అటవీ ప్రాంతం.. మమ్మల్ని ఎవరేం చేస్తరు?' అనుకున్నరు కాబోలు.. అమాయక ఆదివాసీ ఆడబిడ్డలపై అటవీశాఖ సిబ్బంది తమ ప్రతాపాన్ని చూపించారు. రెండు రోజులక్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి అటవీ పరిధిలోని కొర్సాగుంపులో ఆటవిక చర్యకు దిగారు.

*మగవాళ్లెవరూ లేని సమయంలో ఆదివాసీ ఆడబిడ్డలు పోడు పొలంలో పత్తిగింజలు వేస్తుండగా.. ఆరుగురు అటవీశాఖ సిబ్బంది జేసీబీతో దిగబడ్డారు. 'ఇక్కడికి ఎందుకు వచ్చిండ్రు? మెషీన్ ఎందుకు తెచ్చిండ్రు' అని ప్రశ్నించిన మహిళలపై అమానుషంగా ప్రవర్తించారు. దుర్భాషలాడారు. జుట్టు పట్టుకుని, జాకెట్లు చింపి మరీ దాడిచేశారు. 'ఇది మా జాగ.. మీరెందుకు వచ్చారే' అంటూ జుగుప్సాకరంగా ప్రవర్తించారు.*

- ఆదివాసీల సాగు భూమి ఆక్రమించి కందకాల తవ్వకం
- అడ్డొచ్చిన మహిళలపై అటవీశాఖ సిబ్బంది దాడులు
- అమానుషంగా, అసభ్యంగా ప్రవర్తించిన అధికారులు
- బూర్గంపహాడ్ ఘటనలో దవాఖానపాలైన మహిళలు
- ప్రభుత్వం అండతోనే పోడుపై దుందుడుకు చర్యలు
- ఇంతజరిగినా దాడిచేసిన వారిపై చర్యలు చేపట్టని వైనం
- కాంగ్రెస్ సర్కారు తీరుపై జాతీయ స్థాయిలో విమర్శలు
- నేడు బాధితులను పరామర్శించనున్న బీఆర్‌ఎస్ నేతలు

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : అడవిమాటున బతికే ఆదివాసీ గిరిజనులపై ఇటు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'బుల్డోజర్ రాజ్'ను అమలు చేస్తుంటే మరోవైపు కేంద్రంలోని బీజేపీ సర్కారు ఆపరేషన్ కగార్ పేరిట వారిపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రపంచానికి దూరంగా అడవుల్లో బతుకుతున్న అభాగ్యుల జీవితాలను ఆగం చేస్తున్నాయి. ప్రజాపాలన అంటూనే అమాయక గిరిజనుల జీవనాధారంపై కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బకొడుతున్నది. ఏండ్ల తరబడి సాగు చేసుకుంటున్న పోడు భూముల్లోకి ట్రెంచ్ (కందకాల) పేరుతో › 3వ పేజీలో

## ఇప్పటికే రాలిన మట్టిపూలు 511

### ఇద్దరు రైతుల ఆత్మహత్య

సరైన దిగుబడులు రాక.. అప్పులు తీర్చలేక మనస్తాపం › 2

### మీనాక్షి ముందుకు వరంగల్ పంచాయితీ

కొండా దంపతులు కావాలో? పార్టీ కావాలో తేల్చుకోండి › 7

కాంగ్రెస్ ఎమ్మెల్యేల స్పష్టీకరణ

# 15 లక్షలకో ఎస్జీటీ పోస్ట్!

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా కొలువుల భర్తీలో భారీ స్కాం



- అర్హతల్లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టిన వైనం
- అభ్యంతరాలొచ్చినా ఆగమేఘాలపై నియామకం
- రిక్రూట్‌మెంట్‌లో అడుగడుగునా ఉల్లంఘనలు
- రీ వెరిఫికేషన్‌లో 25 మంది అనర్హుల గుర్తింపు
- 6 నెలలుగా నివేదికను తొక్కిపెట్టిన అధికారులు

హైదరాబాద్, జూన్ 22 (నమస్తే తెలంగాణ): టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన భారీ కుంభకోణం ఒకటి వెలుగులోకి వచ్చింది. స్పోర్ట్స్ కోటా టీచర్ల భర్తీలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టుల భర్తీలో అధికారులు నిబంధనలు ఉల్లంఘించారు. అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు, ఏకంగా 25మందికి ఉద్యోగాలిచ్చారు. మిగతా అభ్యర్థుల అభ్యంతరాలను పక్కనపెట్టి ఆగమేఘాల మీద అపాయింట్‌మెంట్ ఆర్డర్లు కూడా ఇచ్చేశారు. విషయం హైకోర్టుకు, లోకాయుక్తకు చేరడంతో ఇప్పుడు మింగలేక, కక్కలేక అన్నట్టుగా అధికారుల పరిస్థితి తయారైంది. ఈ నియామకాల కోసం కొందరు అధికారులు ఒక్కో అభ్యర్థి నుంచి › 7వ పేజీలో

## టీచర్లు తనిఖీలు చేస్తే.. పాఠాలు చెప్పేదెవరు?

కింది క్యాడర్‌తో పైక్యాడర్ బడుల్లో తనిఖీలా?

- అధికారులు, గెజిటెడ్ హెచ్‌ఎంలు ఏంచేయాలి?
- పాఠశాలల తనిఖీ ఉత్తర్వులపై టీచర్ల ఆగ్రహం
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు
- టీచర్లలో పంచాయితీ పెట్టడమేనని మండిపాటు

› 7

## పెండింగ్ బిల్లులివ్వకుంటే పనులెట్లవుతయ్?

కోమటిరెడ్డి సమీక్షలో అధికారుల ప్రశ్న.. ఐదు కలెక్టరేట్లకు 100 కోట్ల బిల్లుల పెండింగ్

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్న మంత్రి.. బిల్లులు చెల్లిస్తేనే పనులన్న అధికారులు › 7





